**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 27.07.2025** **సమయం: 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. శాస్త్ర సాంకేతిక, క్రీడా సాంస్కృతిక రంగాలలో మన దేశం సాధిస్తోన్న విజయాల పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు.
2. 2047 నాటికి మనదేశం అన్ని రంగాలలో స్వావలంభన సాధిస్తుందని మన్ కీ బాత్ 124 వ సంచికలో ప్రధానమంత్రి స్పష్టం చేశారు.
3. రాష్ట్రంలో రైతులకు యూరియా సకాలంలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు.
4. విద్య, వైద్యం కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికయుతంగా ఖర్చు చేస్తూ, సక్రమంగా వినియోగించుకోవాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

..............................................

**మన్ కీ బాత్**

శాస్త్ర సాంకేతిక విజ్ఞానంలో క్రీడా సాంస్కృతిక రంగాలలో మనదేశం సాధించిన విజయాల పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మన్ కీ బాత్ 124 వ సంచికలో ఈ ఉదయం ప్రధానమంత్రి తన మనోభావాలను దేశ ప్రజలతో పంచుకున్నారు. శుభాంశు శుక్లా

అంతరిక్ష ప్రయాణాన్ని ముగించుకుని భూమి పైకి విజయవంతంగా తిరిగి వచ్చిన సందర్భాన్ని దేశంఎంతో గర్వించిదని ఆయన ప్రస్తావించారు.

**బైట్ 1.............**

రసాయన, గణిత శాస్త్ర ఒలింపియాడ్స్ లో మనదేశ విద్యార్థులు సాధించిన ఘనవిజయాల పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఆగస్టులో ముంబైలో జరిగే ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్ ఒలింపియాడ్ లో 60కి పైగా దేశాల నుంచి విద్యార్థులు, నిపుణులు హాజరవుతారని నరేంద్ర మోదీ వెల్లడించారు.

**బైట్ 2............**

ప్రపంచ వారసత్వ ప్రదేశాలుగా 12 మరాఠా కోటలను యునెస్కో గుర్తించిందని, ప్రతి కోటా ఎన్నో చారిత్రాక ఆధ్యాయాలకు, ఘట్టాలకు సాక్షిగా నిలుస్తోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ కోటలు భారతదేశ ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలుస్తాయని ఆయన ప్రస్తావించారు. భారతీయ చారిత్రాక, సాంస్కృతిక వారసత్వానికి ఈ అపురూప కట్టడాలు ప్రత్యక్ష తార్కాణాలుగా ఉన్నాయని స్పష్టం చేశారు.

**బైట్ 3...........**

చేనేత రంగం దేశవ్యాప్తంగా ఎంతో మందికి ఉపాధి అందిస్తోందని గత దశాబ్ద కాలంగా ఈ రంగం ఎంతో అభివృద్ధి సాధించిందని మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలలో చేనేతకు చేయూత అందించడానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధానమంత్రి వెల్లడించారు. చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ఉన్న 3 వేలకు పైగా స్టార్టప్ లు ఈ రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు చేరువ చేస్తున్నాయని అన్నారు.

**బైట్ 4............**

2047 సంవత్సరం నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అన్ని రంగాలలో స్వావలంబన సాధిస్తామని ప్రధానమంత్రి పేర్కొన్నారు. స్థానిక ఉత్పత్తులకు ప్రచారం కల్పించే వోకల్ ఫర్ లోకల్ ఉద్యమం స్ఫూర్తిదాయకంగా కొనసాగుతుందని దీనికి మన సంకల్ప బలం కూడా తోడు కావాలని ఆకాంక్షించారు.

**బైట్ 5..............**

ఒలింపిక్స్ తర్వాత అతి పెద్ద క్రీడా కార్యక్రమం ప్రపంచ పోలీసు, అగ్నిమాపక క్రీడలు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 71 దేశాలు పాల్గొన్న ఈ టోర్నమెంట్ అమెరికాలో ఘనంగా నిర్వహించగా, ఇందులో మనదేశం 600 పతకాలు సాధించడం పట్ల ప్రధానమంత్రి హర్షం వ్యక్తం చేశారు. 2029 లో ఈ టోర్నమెంట్ మన దేశంలో జరుగుతుందని మోదీ వెల్లడించారు.

**బైట్ 6..........**

పరిశుభ్రత అనేది ఆరోగ్యకర సమాజ ఆవిష్కరణకు తొలి సోపానంగా ప్రధానమంత్రి పేర్కొన్నారు. సామూహిక ఉద్యమంగా స్ఫూర్తిదాయకంగా కొనసాగుతున్న స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభమై 11 సంవత్సరాలు పూర్తి అయ్యాయని, దేశ ప్రజలందరూ ఈ చైతన్యదాయక కార్యక్రమంలో భాగస్వాములు కావడం పట్ల మోదీ ఆనందం వ్యక్తం చేశారు.

**బైట్ 7................**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం 35.6 అడుగులకు నీటిమట్టం చేరుకుంది. మరోవైపు కిన్నెరసాని ప్రాజెక్టుకు సైతం ఇన్ ఫ్లో కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 407 అడుగులు కాగా ప్రస్తుతం 404 అడుగులకు నీటిమట్టం చేరుకుంది.

PTC-B.KGM

**ఎరువులు :**

రాష్ట్రంలోని రైతులకు యూరియా సకాలంలో అందించడానికి తగిన చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు. రాష్ట్రంలోని 1.16 కోట్ల ఎకరాల పంటలకు యూరియా అత్యంత అవసరమని, ఆగస్టు నెలలో యూరియా వినియోగం 3 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. రాష్ట్రానికి అదనంగా మరో 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందించాలని కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాకు లేఖ రాసినట్లు తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు.

PTC- B.KGM

**ఫోన్ ట్యాపింగ్ – బండి సంజయ్:**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలో, తన స్టేట్మెంటు రికార్డు చేయటాన్ని వాయిదా వేయాలని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక దర్యాప్తు బృందం – సిట్ ను కోరారు. పార్లమెంటులో రేపు ఎల్లుండి, ''ఆపరేషన్ సింధూర్'' పై చర్చ కారణంగా తప్పనిసరిగా సమావేశాలకు హాజరు కావాల్సిన ఉన్నందున, రేపు హైదరాబాద్ లోని సిట్ విచారణకు తాను హాజరుకాలేకపోతున్నట్లు మంత్రి ఒక లేఖలో సిట్ కు తెలియజేశారు.

------------MSL

**ఎం కె బి. రియాక్షన్ :**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం పై పలువురి స్పందన ........

బైట్స్ ............

**అనౌన్స్మెంట్ :**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం తెలుగు అనువాదాన్ని ఆకాశవాణి ఈ రాత్రి 8 గంటలకు పున:ప్రసారం చేస్తుంది.

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

పత్తి రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయిస్తే కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని అన్నారు. అన్ని రాష్ట్రాలలో తగినంత యూరియా నిల్వలు ఉండగా తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత పేరుతో అనవసర రాజకీయాలు చేస్తున్నారని రామచందర్ రావు విమర్శించారు.

జోగులంబ గద్వాల జిల్లా, పిటిసి

**క్రిటికల్ కేర్**

కేంద్ర ప్రభుత్వం విద్య, వైద్యం కోసం రాష్ట్రానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తూనప్పటికి, రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను సక్రమంగా వినియోగించుకోవడం లేదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నూతన క్రిటికల్ కేర్ బ్లాక్ భవనాన్ని కేంద్ర మంత్రి ఈ రోజు ప్రారంభించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఈ క్రిటికల్ కేర్

ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భరత్ క్రింద అనేక వైద్య సేవలు అందుబాటులో తీసుకవచ్చిందని, క్రిటికల్ కేర్ భవనాన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించినట్లు తెలిపారు. కేంద్రం ప్రతి సంవత్సరం 30 నుండి 40 కోట్లు కరీంనగర్ ప్రధాన ఆసుపత్రికి నిధులుగా ఇస్తున్నట్లు తెలిపారు..

పిటిసి, కరీంనగర్

**CLOSING**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.